ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 27 ఫిబ్రవరి,2024,పేజీలు 10

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తులను కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ అర్జిదారుని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణిలో శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మొహాతో ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందనిజిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ,జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన మేడి నర్సు తనకు లక్షెట్టిపేట శివారులో గల భూమి ధరణిలో మిస్సింగ్ జాబితాలో ఉందని, తొలగించాలని కోరుతూదరఖాస్తు అందజేశారు. భీమిని మండలం మల్లిడి గ్రామానికి చెందిన కుమ్మరి మల్లేష్ తాము అన్నదమ్ములము గ్రామ శివారులోని భూమిని కాస్తు చేసుకుంటున్నామని, ఇట్టి భూమి ధరణిలో బ్లాక్ లిస్టులో ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పండుగు ఎల్లమ్మ తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణిలో ఇట్టి భూమి లావునిపట్టాగా చూపుతుందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.



తరువాయి2లో

## సంత్ సేవాలాల్ మహారాజ్ అందించిన సేవలు చిరస్మరణీయం

### - జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 26ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలలో ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ అందించిన సేవలు చిరస్మరణీయమని, ప్రభుత్వం సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపించారని, అనేక ఇబ్బందులకు గురి అవుతున్న బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు తన బోధనల ద్వారా విశేష కృషి చేశారని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం కోసం అనేక ఉద్యమాలు చేశారని, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం లాంటి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు. సంత్ సేవాలాల్ ఆచరించిన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నతంగా ఉంటూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కమిటీ ప్రతినిధి గోపాల్ నాయక్, సేవాలాల్ సమితి అధ్యక్షులు రాంబాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రవి నాయక్, ప్రతినిధులు విశ్వప్రసాద్, ఆత్మా రామ్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.









సూర్య



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ రాహూల్ రాజ్

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని. జిల్లా కలెక్టర్ రాహూల్ రాజ్ అన్నారు. సోమవారం పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా టాస్క్ ఫోర్స్ సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల మార్చి 3వ తేదీన ( పోలియో ఆదివారం) నుండి మూడు రోజుల పాటు అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి ఐదేళ్ళ లోపు (0-5) సంవత్సరాలు పిల్లలకు దేశవ్యాప్తంగా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లా లో 0-5 పిల్లలు ప్రతీ ఒక్కరికీ పల్స్ పోలియో చుక్కలు వేసేలా ముఖ్యంగా స్లమ్ ఏరియాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో, వార్డులలో టాంటాం వేయించి, అర్హులైన పిల్లలను గుర్తించి మార్చి 3వ తేదిన ఆదివారం నాడు అందరూ పల్స్ పోలియో చుక్కలు వేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆన్నారు.3వ తేదిన ఆదివారం కావడం తో సెలవుదినం గా అనుకోవద్దని, అంగన్వాడీ టీచర్స్, సూపర్వైజర్ లు అందుబాటులో ఉండి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.జిల్లాలో మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, అపుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఆన్నారు .జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులు 77, 155 మంది ఉన్నారని తెలిపారు. అర్బన్ ఏరియాలో 81, రూరల్ ఏరియా లో 420, ట్రైబల్ ఏరియాలో 301 మొత్తం 802 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి విస్తృత ప్రచారం గావించాలని బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లు, పట్టణ ముఖ్య కూడళ్లలో కేంద్రాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఆశ, ఏ.ఎన్,ఎం, అంగన్వాడీ సిబ్బంది, మహిళ సంఘాలు, సంబంధిత శాఖల అధికారులు కార్యక్రమ నిర్వహణలో చురుగ్గా పాల్గొనాలని అదేశించారు. మారుమూల ప్రాంతాలు, సంచార జాతులు, ఇటుకబట్టీలు, నిర్మాణ స్థలాల లోని చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 3వ తేదీన పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం అనంతరం మరుసటి, రోజు 4, 5 తేదీలలో రెండు రోజులు ఇంటింటి సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేసుకోని మిగిలిన వారికి పల్స్ పోలియో చుక్కలు వేయాలన్నారు,ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో. జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి
## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

( మొదటి పేజీ తరువాయి )

బెల్లంపల్లి మండలంలోని షంషీర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్యులు డా? డి. సౌజన్య తన కుటుంబ కలహాలకారణంగా తన పిల్లల భవిష్యత్తు కోసం మంచిర్యాలలో ఉంటూ విధులు నిర్వహించడానికి అవకాశం ఇవ్వాలని కోరుతూదరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రైవేట్ డాటా ఎంట్రీ ఆపరేటర్లు తాము తహాశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో ప్రజాపాలన 6 గ్యారంటీల దరఖాస్తుల వివరాలను డాటా ఎంట్రీ చేసిన డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ తన దరఖాస్తులో బెల్లంపల్లిలో చేనేత వస్త్రాలయం ఏర్పాటు చేయాలని కోరారు. భీమారం మండల కేంద్రానికి చెందిన వి.అరుణ్ కుమార్ తాను మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో స్వీపర్గా పని చేస్తున్నానని, తనకు రావలసిన నవంబర్, డిసెంబర్ మాసాల జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జ్ సునార్కర్ రాంబాబు తన దరఖాస్తులో నేతకాని కులానికి సంబంధించి ఆన్లైన్లో నెట్ కాని అని వస్తుందని, సవరించాలని కోరారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన సర్దార్ ఖాన్ తనకు గ్రామ శివారులో ఉన్న భూమి ధరణిలో మిస్సింగ్ జాబితా క్రింద చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం మల్కెపల్లి గ్రామానికి చెందిన పెరుగు పోశం తన తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమిని తమ పేరిట విరాసత్ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం కుందేల్పహాడ్ గ్రామానికి చెందిన కుంరం కమల, మడావి మైనుబాయి నిరుపేద గిరిజనులు



అయిన తాము ఎలాంటి జీవనాధారం లేక గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని చదును చేసి సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, తమ పేరిట పట్టాపాసు పుస్తకాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం గద్దెరాగడి గ్రామానికి చెందిన కె.ప్రకాష్ తన తండ్రి పేరిట క్యాతనపల్లి గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమి తన పేరిట విరాసత్ చేసుకొనుటకు దరఖాస్తు చేసుకోగా ధరణిలో నిషేధిత జాబితాలో చూపుతుందని, సవరించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన కమ్మల శ్రీనివాస్ తనకు జన్నారం మండలం సింగరాయిపేట గ్రామ శివారులో వారసత్వంగా వచ్చిన భూమి ఉందని, ఇట్టి భూమికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికార్యక్రమంలో 84 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల సమన్వయంతోపరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా
## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి
### - ఆర్ డి ఓ సురేష్



**ఆసిఫాబాద్ ప్రతినిది 26 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఆర్ డి ఓ సురేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో అర్జీ దారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కెరమెరి మండలం పిప్రి గ్రామానికి చెందిన నాయిడి చిన్న రాజం, కొమ్రె లస్మక్క అడ ప్రాజెక్టు ముంపుకు గురి అయిన పిప్రీ గ్రామ నాయక్ కోడ్ గిరిజనులకు కమ్యూనిటీ హాల్ కొరకు ప్రభుత్వం టీన్ల షెడ్డు మంజూరు చేయడం జరిగిందని, ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం వాడి గూడ గ్రామానికి చెందిన దుర్గం రాకేష్ తాను డిగ్రీ పూర్తి చేశానని నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు ఆసిఫాబాద్ మండలం కసాబ్ వాడి గ్రామానికి చెందిన ఈదులవాడ విజయ్ కుమార్ తనకు అనువంశికంగా సంక్రమించిన భూమికి సంబంధించి పట్టా పాసు పుస్తకం మంజూరు చేసి రైతుబంధు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలం మర్తిడి గ్రామానికి చెందిన తాళ్ల రామయ్య తాను 18 సంవత్సరాల క్రితం గ్రామ శివారులో భూమిని కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నానని, ప్రస్తుతం కొందరు అక్రమంగా తన భూమిని ఆక్రమించుకొని గొడవలు పడుతున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు పట్టా పాసు పుస్తకం మంజూరు చేసి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఇప్పల్ నవేగం గ్రామానికి చెందిన జాడీ రాజయ్య తనకు ప్రధానమంత్రి కిసాన్ డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం వాడిగూడ గ్రామానికి చెందిన కుడిమేత రాజ్యలక్ష్మి తాను డిగ్రీ పూర్తి చేసి కులాంతర వివాహం చేసుకున్నానని, తనకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన దుర్గం పవన్ కుమార్ తాను గ్రామంలో కామన్ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తున్నానని, స్థానికంగా మీ సేవా కేంద్రం లేకపోవడంతో దాదాపు 13 గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తనకు మీసేవ కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండలానికి చెందిన వడై మల్లేష్ తాను సిర్పూర్ టి మండలం వేంపల్లి గ్రామపంచాయతీ కారోబార్ గా విధులు నిర్వహిస్తున్నానని, తన సేవలకు ఎలాంటి గుర్తింపు లేకపోవడంతో విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, తన సేవలను గుర్తించి నియామక పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన రవీందర్ తాను తహసిల్దార్ కార్యాలయంలో దినసరి వేతనం క్రింద పనిచేస్తున్నానని, వేతనం సక్రమంగా రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, తనకు రావలసిన వేతనాన్ని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం కర్జవల్లి గ్రామానికి చెందిన చౌదరి ఆగయ్య తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ . డి.ఓ. మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 27 ఫిబ్రవరి , 2024

# మహనీయుల ఆశయ సాధనే మా లక్ష్యం

## మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**

"బహుజన మహనీయుల ఆశయ సాధనే మా జీవిత లక్ష్యం" అని పూలే దంపతుల అడుగుజాడల్లో నడుస్తూ సమాజాలను చైతన్యపరిచి మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాల నుండి బయటపడేలా చేస్తామని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ అధ్యక్షులు శివదాస్ మహాజన్ సత్యశోధక్ రఘునాథ్ ఢోక్ పూణే, ప్రముఖ సాహితీవేత్త మధు బావల్కర్ లతో



కలిసి మాట్లాడుతూ...మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు 1873 వ సంవత్సరంలో సత్యశోధక సమాజాన్ని స్థాపించారని ఆ సమాజ నియమాలకు అనుగుణంగానే సత్యశోధక వివాహాలు జరిపించడం ప్రారంభించారని, వారి స్ఫూర్తితోనే ఆదివారం తమ కూతురు సుహర్షా రాణి పెళ్లి చంద్రపూర్ రాజురకు చెందిన సామాజిక కార్యకర్త పుండలిక్ వాడై, కుమారుడు లలిత్ తో జరిపించామని వేదమంత్రాలు, వేద బ్రాహ్మణులు లేకుండా మహాత్మ జ్యోతిరావు పూలే రాసిన సత్యశోధక మంగళాష్టకాలతో అక్షింతలకు బదులు పూలు చల్లి ఈ పెళ్లి తంతుని నిర్వహించామని వధూవరులచే మహనీయుల అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేయించామని అన్నారు. ఇలాంటి వివాహాలను బహుజన కులాల్లో ఉన్న అందరూ పాటించి మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాను కేవలం చెప్పడమే కాకుండా తమ ఇద్దరు పిల్లల వివాహాలు సత్యశోధక పద్ధతిలోనే జరిపించాలని సుకుమార్ పెట్కులె అన్నారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర లోని దాదాపు పది జిల్లాల నుండి అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నుండి ప్రముఖులు హాజరయ్యారు. పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించి బహుజన మహనీయుల అడుగుజాడల్లో నడవడానికి ముందుకు వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బెల్లంపల్లి కన్నాల గ్రామపంచాయతీలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండల్ కన్నాల గ్రామపంచాయతీ అభివృద్ధి నిమిత్తం సోమవారం రోజున బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులతో విడుదలైనటువంటి 5 లక్షల రూపాయలతో సి సి రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, స్థానిక ఎంపిటిసి మహేందర్ , బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య , తాండూర్ మండల అధ్యక్షులు ఎండి.ఇసా, కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, యువజన కాంగ్రెస్ బెల్లంపల్లి మండల్ అధ్యక్షులు బావండ్లపల్లి భరత్, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం నుండి 01.03.2024 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను



నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు, విద్యాసంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఉదయం 7.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో 2 కె రన్ నిర్వహించడం జరుగుతుందని సూచించారు, ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, బ్యాంకర్లు అందరూ హాజరు కావాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కే.భాస్కర ప్రసాద్ తెలిపారు. అలాగే 28 వ తేదీన ఉదయం 11 గంటలకు ఆర్థిక అక్షరాస్యత శిబిరం డిగ్రీ కళాశాలలో, స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కన, నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా పాలనాధికారి ఎల్ డి ఎం, ఇతర అధికారులతో కలసి గోడ ప్రతులను, పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## - బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో, కాసిపేట మండల్,



న్నెనల్ మండల్ కు సంబంధించిన 233 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, యువకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కన్నాల బస్తిలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి ప్రారంభం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలో కన్నాల బస్తి రైల్వే అండర్ ప్రాసెస్ బ్రిడ్జ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్ ల పునాభివృద్ధికి



మరియు రోడ్1500 ఓవర్ బ్రిడ్జిలు / అండర్ పాసులు జాతికి అంకితం శంకుస్థాపన ప్రారంభం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి చే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కన్నాల రైల్వే అండర్ ప్రాసెస్ బ్రిడ్జ్ నీ ప్రారంభించిన బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, బిజెపి కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లారీఢీకొని మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గం భీమిని మండల్ వెంకటపూర్ గ్రామపంచాయతీకి చెందిన ఇటీవల బెల్లంపల్లి హైవే కన్నాల సమీపంలో లారీ ఢీకొని ఒకే కుటుంబంలో ముగ్గురు కోట తిరుపతి' తిరుపక్క 'అంజి చనిపోయినారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి వారికి మనోధైర్యం ఇచ్చి తక్షణ ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలు అందిస్తామని మాట ఇచ్చి ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటాము అని మాట ఇచ్చారు.



## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీ సోయం బాపూరావు

**తలమడుగు,ఫిబ్రవరి26,సూర్య మేజర్ న్యూస్**

పార్టీలు ఏవైనా గ్రామాలను ప్రజలను అభివృద్ధి చేయడమే ప్రజాప్రతినిధులుగా మా లక్ష్యం అని ఎంపీ సోయం బాపూరావు అన్నారు.తలమడుగు మండలంలోని నందిగామ గ్రామంలో సోమవారం



ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ.10 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులని అదిలాబాద్ఎంపీ సోయం బాపూరావు, జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, లు కలిసి భూమి పూజ చేసినారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్ ,నాయకులు రమణ, వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రకాష్ రావు, కే ప్రతాప్, తెలంగాణరావు, వసంత్, సురేందర్,రాము, బిజెపి నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాస్,అభి రెడ్డిలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్‌లో డివై సీఎమ్ఓకు వివిధ సమస్యలపై మెమోరండం అందజేత



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ ను అభివృద్ధి చేసి స్పెషలిస్ట్ డాక్టర్లను పిల్లల డాక్టర్, ఫిజీషియన్, కంటి డాక్టర్, జనరల్ సర్జన్, అనేస్తేసియను పూర్తి సమయము అందుబాటులో ఉంచాలని మరియు మాదారం డిస్పెన్సరీలో పూర్తి సమయం ప్రతి రోజు డాక్టర్ ను అందుబాటులో ఉంచాలని ఆర్థోసర్జన్, గైనకాలజిస్టను ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ పంపకుండా పూర్తి కాలం ఇక్కడి పేషంట్లకు వారి ద్వారా వైద్య సేవలు అందించాలని హాస్పిటల్లో ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, ఎక్రే డిజిటల్, సమకూర్చి అన్ని హంగులతో మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది కొరతను తీర్చి అన్ని వార్డులలో కార్యాలయంలో సరిపడా కార్మికుల నియామకం చేపట్టాలని సిబ్బంది నర్సులు, వార్డ్ అసిస్టెంట్లు ,జనరల్ మద్దూర్ కార్మికులకు స్కావెంజర్ కార్మికులకు స్లేడేలు పద్ధతి ప్రకారము కల్పించాలని ఎన్-1 విధానాన్ని రద్దు చేయాలని ఐ.ఆర్ పాలసీ ద్వారా కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ విధులను చేపించాలని డివై సిఎంఓ ను ఐ.ఎన్.టి.యు.సి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధంశెట్టి రాజమౌళి, పేరం రమేష్, ఉమాదేవి, వినయ్ కుమార్, సోకాల శ్రీనివాస్, చంద్రకుమార్, మాసాది నారాయణ, ఆడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి పరీక్షలు రాబోతున్న విద్యార్థులు ప్లానింగ్ చేసుకోవాలి

**తలమడుగు,ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

త్వరలో ఎస్ఎస్సి పరీక్షలు ఉన్నాయని విద్యార్థులు అందరూ బాగా చదువుకోవాలని జిల్లా విద్యాధికారి ప్రణీత కోరారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సోమవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను పాటలు ఎలా ఉపాధ్యాయులు బోధిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా డిజిటల్ క్లాసులను డీఈవో ప్రణీత విద్యార్థులకు నేరుగా చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.



# ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చెయ్యాలి

### ఆదివాసి గిరిజన విద్యార్థి సంఘ నాయకుల కలెక్టర్ కు వినతి



**ఆదిలాబాద్ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**

ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చెయ్యాలని కోరుతూ సోమవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఆదివాసి గిరిజన విద్యార్థి సంఘ నాయకులు, కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి వినతపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఏఎస్యు, జిల్లా కార్యదర్శి,సలాం వరుణ్,నేరడిగొండ మండల అ్యక్షుడు రాథోడ్ సందీప్, మాట్లాడారు, అదిలాబాద్ జిల్లా లో ఎస్సి, బిసి, స్టడీ సర్కిల్ ఉన్నాయని కేవలం గిరిజన విద్యార్తులకు మాత్రం లేదని అన్నారు.. గతంలో ఈవిషయాన్ని ప్రజాప్రతినిధులకు జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన పలితం శూన్యంగా ఉందని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల ఆదివాసి గిరిజన విద్యార్థి నిరుద్యోగులకు స్టడీ సర్కిల్ లేక వారు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం లేదని అన్నారు.ప్రైవేటు స్టడీ సెంటర్లల్లో వేల రూపాలు కట్టలేక కూలీలుగా జీవనం సాగిస్తున్నారని సూచించారు. నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం వెనుక బడిన అదిలాబాద్ జిల్లా ఆదివాసి గిరిజన విద్యార్థులకు ఎస్టీ స్టడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివాసి గిరిజన విద్యార్థి నిరుద్యోగ యువతతో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోపాల్, నారిష్, లోకేష్, సునీల్, కేశవ్, హరీష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు డయాలసిస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**ఖానాపూర్ ,ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ సేవలు ప్రారంభం అయ్యాయని ఖానాపూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంబోత్సవం చేసిన విషయం తెలిసిందే అయితే ఎమ్మెల్యే ఆదేశానుసారం డయాలసిస్ సెంటర్ లోనీ సౌకర్యలను సోమవారం రోజున మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం పేషంట్ లకు అందుతున్న సేవలను పరిశీలించారు. నేటి నుండి ఆసుపత్రిలో సేవలు మొదలయ్యాయి అని, ఖానాపూర్ ఆసుపత్రిలో నీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు . మన ఎమ్మెల్యే వైద్యం విషయం లో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నారనీ రాజురా సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అమానుల్ల ఖాన్ , కావాలి సంతోష్, జన్నారపు శంకర్ , నాయిని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలి

**సిరికొండ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**



ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలి అన్నారు సోమవారం సిరికొండ మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపిడిఓ బాల గంగాధర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం లో 100 రోజులు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

## అక్కకొండ జాతర లెక్కలు లెక్కించిన ఆలయ కమిటీ సభ్యులు



**కడెం,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్**

గత కొద్ది రోజులుగా జరుగుతున్న అక్కకొండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవ ల లెక్కలను సోమవారం రోజున ఆలయ కమిటీ సభ్యులు లెక్కించారు. మొత్తంగా ఆదాయం 5,78,216 రూపాయలు కాగా అందులో నుండి ఉత్సవాల కు 4,35,431 రూపాయలు ఖర్చు అయినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మిగిలిన 1,32,785 రూపాయలను జమ చేసి వచ్చే ఉత్సవాలకు లేదా స్వామి వారి ఇతర కార్యక్రమాలకు ఉపయోగించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అధ్యక్షుడు బుర్ర రాజా రమేష్ గౌడ్ , ఆలయ గౌరవ అధ్యక్షుడు కొందాడి జగ్గరావు ,ఉపాధ్యక్షుడు తోడిసెట్టి లక్ష్మి రాజాం, కోశాధికారి మండపెల్లి రాములు, ప్రధాన కార్యదర్శి దాడిషెట్టీ శ్రీనివాస్, రాపర్తి పెద్ద లక్ష్మణ్, బైటీపెల్లీ నర్సయ్య ఏపురి రాజ్ కుమార్, సారంగాపూర్ , ఎలగడప, దిల్దర్ నగర్ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**



సిద్దిపేట మండలం బక్రీ చెప్పాలా గ్రామం నందు మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం సరికాదని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రేణికుంట్ల శ్రీనివాస్ అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మా గాంధీ శాంతి మార్గంలో ఈ దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చారని వారిని ఆదర్శంగా తీసుకొని ఎన్నో దేశాలలో చాలామంది నాయకులు వారి హక్కులను సాధించుకున్నారని అదేవిధంగా వారిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సాధించుకోవడం జరిగిందని ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీ అంబేద్కర్ లాంటి నాయకుల విగ్రహాలను ధ్వంసం చేయడం జరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరగడం బాధాకరమని ఇలాంటి సంఘటన లు పునరావతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## జీవనోపాధిల పెంపుదలపై రైతులకి అవగాహన కార్యక్రమం

**కడెం,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్**

రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో డ్రీమ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున కడెం మండలంలోని ధర్మాజీపేట్ మరియు చిట్యాల చిన్న బెల్లాల్ లక్ష్మి సాగర్ గ్రామాల యొక్క రైతులకి వ్యవసాయ అనుబంధ రంగాలైన జీవనోపాదులు పెంపుదల లో భాగముగా కూరగాయలు సాగు చేసే రైతులకు ఏ.ఈ.ఓ సురేష్ మల్చింగ్ విధానము మరియు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించడం గురించి రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా డ్రీమ్ సొసైటీ వారు మాట్లాడుతూ రైతులకి హైబ్రిడ్ రకాలైనటువంటి టమాటా, వంకాయ నారులకి రైతులకు దిగుబడి పెరగాలని మరియు వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా ఉండాలని ఉద్దేశంతో నారుని ఉచితముగా ఇవ్వడం జరిగింది అని అన్నారు. పశువుల పోషక యాజమాన్య పద్ధతులలో భాగంగా రైతులకి మినరల్ బ్రిక్స్ పై అవగాహన కల్పించమన్నరు. పశువులు ఉన్నటువంటి రైతులకి మినరల్ బ్రిక్స్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డ్రీమ్ సొసైటీ కోఆర్డినేటర్ సంధ్య మరియు ధర్మాజీపేట చిట్యాల చిన్నా బెల్లాల లక్ష్మిసాగర్ గ్రామాల యొక్క రైతులు పాల్గొనడం జరిగింది.




## గుర్తు తెలియని వాహనం,డీ కొన్న సంఘటనలో వ్యక్తి దుర్మరణం

**ఇచ్చోడ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండల కేంద్రానికి సమీపంలో నాలుగు వరసల జాతీయ రహదారిపై సోమవారం గుర్తు తెలియని వాహనం బైక్ ను డీ కొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రోడ్ గూడ గ్రామం జీవతి తాలూకా కు చెందిన ఉమాజీ ఉత్తమ్ జాదవ్ 33 అనే వ్యక్తి తమ బంధువుల పెళ్లి పత్రికలు పంచుకుంటానికి సారంగాపూర్ మండలంలోని నాఖ తండా నుండి జివితి వెళ్లడానికి బయలుదేరాడు. జాతీయ రహదారి పై రాణి జిన్నింగ్ ఎదురుగా పల్సర్ మోటార్ సైకిల్ నెంబర్ ఎంహెచ్ 34 సిజి 9089 ను వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది దాంతో ఉమాజీ ఉత్తమ్ యాదవ్ తీవ్ర గాయాలయ్యాయి, దాంతో అక్కడికక్కడే మృతిచెందాడు. డీ కొట్టిన వాహనం ఆచూకీ లభ్యం కాలేదని సూచించారు.మృతుని బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఇచ్చోడ ఎస్సై జి నరేష్ తెలిపారు. వాహనం కోసం పోలీస్ బృందాలు గాలిస్తున్నాయని సూచించారు.

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జకు వినతి పత్రం ఇచ్చిన రాంపూర్ గూడ గ్రామస్తులు



**సిరికొండ ఫిబ్రవరి 25 సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలం వస్తేనే మాకు భయం రాంపూర్ నుంచి సిరికొండ మండల కేంద్రానికి రావాలంటే రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది గురి అవుతారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఎమ్మెల్యేలకు ఎన్నోసార్లు విన్నవించిన ఏ స్పందన ఇవ్వడంలేదు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ కు వినతి పత్రం అందజేసిన శాలువాతో సన్మానం చేశారు రాంపూర్ గూడ గ్రామస్తులు తెలిపిన వివరాలు సిరికొండ మండల కేంద్రం నుంచి రాంపూర్ గూడ రాంపూర్ తదితరుల గ్రామాల్లో వెళ్లడానికి కనీసం రోడ్డు లేక చాలా ఇబ్బంది విలువలడుతున్నారు వర్షాకాలం వస్తే చాలు రావడానికి చాలా ఇబ్బంది వర్షం వస్తేనే బురద లోనే నడుచుకుంటూ వస్తామని గ్రామస్తులు ఎమ్మెల్యే ను వివరించారు మాకు రాంపూర్ నుంచి సిరికొండ వరకు దాదాపు రెండు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిరికొండ మండలంలోని అనేక గ్రామాలలో బిటీ రోడ్డు లేకపోవడం వల్ల మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్న అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బోయర్ తుకారాం కన్నాపూర్ మాజీ సర్పంచ్ కుమరం రఘురాం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల జీతాలు వెంటనే విడుదల చేయాలి

**నేరడిగొండ ,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడి వెల్పర్ వర్కర్స్ టీచర్స్ యూనియన్ కార్మికులు నేరడిగొండ మండల కేంద్రంలో నీ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఆడే గజేందర్ జెడ్ని మర్యాదపూర్వకంగా కలిసి అంగన్వాడీల మూడు నెలల నుండి జీతాలు రావడం లేదని మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలు ఆశ వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే వేయాలని వినతి పత్రం ఇచ్చారు దీనికి ఆడే గజేందర్ సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరుతాను అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య మరియు జిల్లా అధ్యక్షురాలు ఛాయా గుడియాత్నూర్ మండల అధ్యక్షురాలు శోభ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హిరసుక్కా జయంతి వేడుకలు

- ఆదివాసి సంస్కృతులను విచ్చిన్నం చేయాలని చూస్తే సహించను
- ఆదివాసి ప్రధాన్ కులస్తులు ఐక్యంగా ఉండాలి
- పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల హాజరకు తేడాలు వస్తె రీమూవ్ ఫ్రమ్ సర్వీస్ - ఆదివాసి యువకుల పై చదువులు కోసం ఎంతైనా ఖర్చు భరిస్తా
- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి26,సూర్య మేజర్ న్యూస్**

గోండి ధర్మగురు హీరా సుక జయంతి వేడుకలను సోమవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని





వ్యవసాయ మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు మండల కేంద్రంలోని ఆదివాసీ పర్ధాన్ గూడలో హీరా సుక స్మారక జెండా వద్ద సంప్రదాయ బద్దంగా డోలు, వాయిద్యాలతో ప్రత్యేక పూజలు చేసి మార్కెట్ యార్డుకు ర్యాలీగా చేరుకున్నారు. ఆదివాసీ తొమ్మిది తెగలతో పాటు పర్ధాన్ కులస్తులు ఐక్యంగా ఉండాలని, అప్పుడే ప్రభుత్వాలు స్పందించి వాటిని పరిష్కరించడానికి అస్కారం ఉంటుందని పలువురు ఆదివాసీ నేతలు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు వివిధ డిమాండ్‌లతో కూడిని వినతి పత్రాన్ని అందజేశారు. జీవోఎంఎస్ 3ను పునరుద్దరించాలి. నాన్ ఏజెన్సీలో ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి ఏజెన్సీలో ఉన్న సంక్షేమ పథకాల మాదిరిగా అవకాశాలు కల్పించాలి. పోడు భూములకు పట్టాలు జారీ చేయాలి. తదితర డిమాండ్లతో కూడి వినతి పత్రాన్ని అందజేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్ ఎలాగైతే వారి దేవతలను పూజించుకుంటున్నారో అదే తరహాలో ఆదివాసులు అటవీ దేవతలను పూజించాలని కోరారు. అటవీ దేవతలను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ఆదివాసులను ఆర్ఎస్ఎస్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి పటేల్ వ్యవస్థ వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆదివాసీ తొమ్మిది తెగలలోని ఆదివాసులలోని గొండు, పర్ధాన్ తెగలతో ఎంతో అవినావ భావ సంబంధం ఉంటుందన్నారు. జిల్లాలోని కొన్ని ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి, వార్డెన్‌లు నమోదు చేసే విద్యార్థుల హజరుకు తేడాలు వస్తున్నాయని అలాంటిది తన దృష్టికి వస్తే మాత్రం వారిని ఉద్యోగం నుంచి రీమూవ్ ఫ్రం సర్వీస్ చేయాలని జిల్లా కలెక్టర్‌కు, ఐటీడీఏ పీవోకు కోరడం జరుగుతుందన్నారు. అలాంటి వారు ఉంటే వారిలో మార్పు చేసుకోవాలన్నారు. ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వికాస్ మహాతో, ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుర్వ నగేష్, పూసం ఆనంద్‌రావ్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెస్రం మనోహర్, జిల్లా అధ్యక్షుడు మడావి శంకర్, సిడాం రాంకిషన్, కొడప నగేష్, కుర్సేంగే తానాజీ, మడావి లక్ష్మణ్, శేషనారాయణ, యాదవ్‌రావ్, ఆత్రం భాస్కర్, ఆత్రం సుగుణ, తదితరులు ఉన్నారు.



## అమ్మవారి సన్నిధిలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి



**ముధోల్. ఫిబ్రవరి. 26,సూర్య మేజర్ న్యూస్ :**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని సోమవారం భారత ఉన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి రమణ కుటుంబ సమేతముగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి మనుమడు విరాట్ కు అక్షరాభ్యాసం చేయించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అంతకు ముందు వీరికి ఆలయ అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అమ్మవారి ప్రసాదాలను, ఆశీర్వచనాలు అందజేశారు.

## చనిపోయిన మిత్రునికి ఆర్థిక సాయం

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్:**



నస్పూర్ మున్సిపాలిటీ సంఘ మల్లయ్య పల్లె కు చెందిన నాంపల్లి వేణు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. తోటి స్నేహితులు, స్థానికుల సహాయంతో 39,000 రూపాయల చెక్కు ను వారి కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కళ్యాణం రవి , గుమ్మడి తిరుపతి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఫౌండేషన్ ఉత్తమ మెంటార్ అవార్డ్ అందుకున్న వాడేకర్ లక్ష్మణ్

**భైంసా,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్**

ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని మినర్వా గ్రాండ్ త్రి స్టార్ హెూటల్ లో 2



రోజుల"ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్"కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంపాక్ట్ ఫౌండేషన్ విద్యార్థులనే కాకుండా ట్రైనర్ నీ కూడా ట్రైన్ చేస్తున్నం అని అన్నారు. అంతేకాకుండా ఇంటి కో స్పీకర్, ఊరిలో ఒక ట్రైనర్ అనే అనే నినాదం తో ముందుకు వెళ్తున్నము అని తెలిపారు. బ్యాచ్ లో 46 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకున్నారని అన్నారు. ఇంపాక్ట్ స్ఫూర్తి గ్రూప్ కి మెంటార్ గా వ్యవహరించిన ఆనంధిత ఫౌండేషన్ చైర్మన్,ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ కు ఇంపాక్ట్ ఉత్తమ మెంటర్ అవార్డును ఐసీఐ నేషనల్ కన్వీనర్ శ్రీనివాస్ సోను చేతుల మీదగా ప్రధానం చేశారు. అదేవిధంగా నూతనంగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న స్ఫూర్తి గ్రూప్ సభ్యులను కూడా కూడా శాలువాతో ఆత్మీయ సత్కారం చేసి మెమెంటో నీ అందిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ చైర్మన్ గంప నాగేశ్వర రావు,కేవి.ప్రదీప్ యాక్టర్,ప్రొపేసర్ విశ్వనాథం,శ్యాం రాథోడ్,సతీష్ తూము,మెంటార్స్,ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**కుబీర్,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం పల్సి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలకు వంద రోజుల పని కల్పించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొట్టే రాజమని, ఉపసర్పంచ్ డి.దత్తాత్రి,విడిసి అధ్యక్షులు నిమ్మ లక్ష్మణ్,సెక్రటరీ పాండురంగ,కుబీర్ మండల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజన్న,తదితరులు ఉన్నారు.



## ప్రేమించి మోసం చేశాడని యువతి ఆత్మహత్యయత్నం

### - యువతి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకున్న అటవీశాఖ అధికారులు

**ముధోల్,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన బాసరకి చెందిన ఓ యువతి సోమవారం గోదావరిలో దూకపోగా గమనించిన అక్కడున్న అటవీ శాఖ అధికారులు ఆమెను కాపాడి మానవత్వం చాటుకున్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను అడగ్గా యువతీ తనను ప్రేమించిన యువకుడు మోసం చేయడంతో ఆత్మహత్య చేసుకోదలిచానని తెలిపింది. అనంతరం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని పోలీస్ స్టేషన్‌కు యువతిని తీసుకెళ్లారు. పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## రైల్వే రంగానికి కేంద్ర ప్రభుత్వం కృషి

### - ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ముధోల్ ,ఫిబ్రవరి 26 ,సూర్య మేజర్ న్యూస్ :**

రైల్వే రంగానికి కేంద్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వేల అభివృద్ధికి ప్రవేశపెట్టిన అమృత్ పథకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోది వర్చువల్ కార్యక్రమంలో భాగంగా బాసర రైల్వే స్టేషన్ లో సోమవారం ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవ విడతలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 15 రైల్వేస్టేషన్ లను అమృత్ భారత్ స్టేషన్ లుగా అభివృద్ధి చేయాలని రైల్వే శాఖ తీసుకున్న మంచి నిర్ణయమని తెలిపారు. బాసర రైల్వే స్టేషన్ ను రూ. 11.33కోట్లతో అభివృద్ధి పనులు జరుగనున్నాయని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాలో ఉన్న ఏకైక రైల్వేస్టేషన్ బాసరను ఎంపిక చేయడం పట్ల జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.రైల్వేల అభివృద్ధికి గాను మన రాష్ట్రానికి 230 కోట్ల నిధులు కేటాయించారన్నారు.అమృత్ భారత్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్ లలో రాబోయే 40 సంవత్సరాలకు ఉపయోగపడేలా ఆధునిక వసతులు కల్పించనున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో రైల్వే అధికారులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుస్తీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ముధోల్ ,ఫిబ్రవరి 26 ,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ఎడబిడ్ గ్రామంలో జరిగే మల్లన్న జాతరలో భాగంగా సోమవారం జరిగిన కుస్తీపోటీలను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. అంతకుముందు ఆయన మల్లన్న దేవునికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలన్నారు.జాతరలు నిర్వహించడంతో గ్రామంలో ఐక్యత భావం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఇట్టి జాతరకు ముధోల్ మండలం నుండే కుండా నియోజకవర్గం లోని ఆయా మండలాలతో పాటు పక్క రాష్ట్రమైన పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు.ఎంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న కుస్తీ పోటీల్లో లక్ష రూపాయల బహుమతిని అందజేస్తారు. కుస్తీ పోటీల్లో మహారాష్ట్ర నుండి పెద్ద ఎత్తున మల్లయోధులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు.కుస్తీ పోటీలో మొదటి బహుమతిగా 10 వేల రూపాయలు వెండి కడియాన్ని,రెండవ బహుమతిగా 5 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమం లో నిర్వాహకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోసిని గ్రామ ప్రధాన రోడ్డు మరమ్మతులు వెంటనే చేయాలి

### - లేండుగురే శ్యాంరావ్



**కాగజ్ నగర్ టౌన్,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్ నగర్ నుండి సిర్పూర్ వెళ్లే దారిలో గల కోసిని గ్రామంలోని ప్రధాన రోడ్ల మరమ్మతులు వెంటనే మరమ్మతులు చేయాలని సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ముందు బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నిండు గురై శ్యామ్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ రావు మరియు కాగజ్నగర్ టౌన్ ఇంచార్జ్ షబ్బీర్ హుస్సేన్ మాట్లాడుతూ కో సిని నుండి సిర్పూర్ వరకు రహదారి పూర్తిగా గుంతలుగా ఏర్పడడంతో దుమ్ము ధూళితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గత కొద్ది రోజుల క్రితం నుండి గుంతలు ఏర్పడడంతో పలు రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయని మూడు రోజుల క్రితం అబ్బాయి కూడా మరణించాడని ఈ సందర్భంగా అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రజాప్రతినిధులు దీనిపై స్పందించి తక్షణమే రోడ్ల మరమ్మతులు చేయాలని లేని పక్షంలో బీఎస్పీ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నక్క మనోహర్, తన్నీరు పోచం,దాసరి నరేందర్, రేణిగుంట్ల శ్రీనివాస్, మెరుగు రాజేష్, షబ్బీర్ హుస్సేన్, కాశీపాక రాజు, గోగర్ల శంకర్, మరుపాక శోభన్, మారుతి, అభి, లేండుగురే గోపి, ఇల్లందుల ప్రణయ్, మహిళా నాయకురాలు రమాదేవి, బీఎస్పీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేపర్ మిల్లు కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

### ...కాంగ్రెస్ పార్టీ తాలుకా ఇంచార్జి రావి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించిన ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు



**కాగజ్ నగర్, 26 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సహకరించాలని కోరుతూ సోమవారం ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇంఛార్జి రావి శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు అంబాల ఓదెలు, జయదేవ్, కలికోట రమణయ్య లు మాట్లాడుతూ మిల్లు లోపల కనీస సౌకర్యాలు లేవని, కార్మికుల కోసం క్యాంటీన్ సౌకర్యం కూడా లేదని, 197 మంది కార్మికులకు యాజమాన్యం ఇప్పటి వరకు విధుల్లోకి తీసుకోలేదని తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రావి శ్రీనివాస్ మాట్లాడుతూ పేపర్ మిల్లు కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఓల్డ్ కాలనీ ఎస్పీఎం క్వార్టర్ లో గుప్త నిధుల కోసం తవ్వకాలు

### ...కాలనీవాసుల రాకతో పరారైన దుండగులు

**కాగజ్ నగర్,26 ఫిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో గల డి-98 ఎస్పీఎం నివాస క్వార్టర్ లో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతున్న క్రమంలో శబ్దాలు రావడంతో కాలనీ వాసులు అక్కడికి చేరుకోగా తవ్వకాలు జరుపుతున్న ముఠా సభ్యులు క్వార్టర్ వెనుక భాగం నుండి పరారయ్యారు.పట్టణ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో కొందరు వ్యక్తులు గుప్త నిధుల కోసం క్వార్టర్‌లో తవ్వకాలు జరుపుతున్నట్లు అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపినట్లు పేర్కొన్నారు.సంఘటన స్థలంలో గడ్డపారలు, పారతో పాటు పసుపు, కుంకుమ, నిమ్మకాయ, కొబ్బరికాయలున్న సంచి, ఒక స్కూటీ ని స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. మొత్తం ఏడుగురు ముఠా సభ్యులు ఈ తవ్వకాలు జరిపినట్లు తమ ప్రాథమిక విచారణ లో తేలిందని ఎస్సై శ్రీకాంత్ వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

సూర్య
మంగళవారం 27 ఫిబ్రవరి , 2024

### రైల్వేల ఆధునికరణ కోసం

# ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

**.... రైల్వే సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి**

**.... అండర్ పాస్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవ సభలో జిల్లా కలెక్టర్ హేమంత్ బర్కడే**





**కాగజ్ నగర్,26 ఫిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్:**

రైల్వేల ఆధునికరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కేంద్ర రైల్వే శాఖ దేశవ్యాప్తంగా రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ బ్రిడ్జిలు,రైల్వే స్టేషన్ల ఆధునికరణ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసి ప్రయాణికులకు సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ హేమంత్ బర్కడే అన్నారు సోమవారం కాగజ్నగర్ మండలం పాకిరానగర్ శివ పూర్ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వర్చువల్ ప్రారంభోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ వందే భారత్ వంటి రైళ్లను ప్రజల కోసం అందుబాటులో తీసుకువచ్చిందని అన్నారు. ప్రయాణికులు, ప్రజలు రైల్వే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ రైల్వే శాఖ ఆధ్వర్యంలో ఆధునీకరణ పనులను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగజ్నగర్ రైల్వే స్టేషన్ లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు రైల్వే శాఖ అధికారులు కృషి చేయాలని, రైల్వే స్టేషన్ లో లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, నూతనంగా తయారైన ప్లాట్ ఫామ్ నెంబర్-3 లో ఆశించిన స్థాయి లో సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని, కోచ్ పోజిషన్ బోర్డు సౌకర్యాం కల్పించాలని, సంజీవయ్య కాలనీ అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించాలని ఆయన రైల్వే ఉన్నతాధికారులను కోరుతూ ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రాంతాల్లో రైల్వే సేవలను విస్తరింపజేయడానికి ప్రధాని నరేంద్ర మోడి ప్రత్యేక కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ నోడల్ ఆఫీసర్ సాయి కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారామ్, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎఫ్ ఆర్ ఓ రమాదేవి, రైల్వే సీసీఐ కైలాష్, సీసీఎస్ భాస్కర్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు ఓం ప్రకాష్, సతీష్, టికెట్ ఇన్స్ పెక్టర్ రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను విజయవంతం చేయండి

**వాంకిడి,ఫిబ్రవరి26,సూర్య మేజర్ న్యూస్**



వాంకిడి మండల కేంద్రంలో మార్చి 8.9 తేదీల్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేడం టికానంద్, గొడిసెల కార్తిక్ తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. భగత్ సింగ్ 93వ వర్ధంతిని పురష్కరించుకుని నిర్వహించే ఈ పోటీలలో మండలంలోని క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్ :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం



జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్తో అక్షరాస్యత వారోత్సవాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30 గం.లకు జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తా నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు చేపట్టనున్న 2కె రన్ కార్యక్రమంలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పక్షులు వ్యవసాయ పర్యావరణ నేస్తాలు

**భైంసా,ఫిబ్రవరి 26,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పులేనగర్ పాఠశాల విద్యార్థులకు భోథ్కి చెందిన జక్కుల వెంకటేష్(పక్షుల ప్రేమికుడు)పక్షుల సంరక్షణ,పక్షుల యొక్క ఉపయోగం,పర్యావరణంలో పక్షుల పాత్ర వంటి విషయాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పక్షులను కాపాడుతూ ఉండాలని అన్నారు.అంతేకాకుండా పక్షుల పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు అవగాహన



కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ మీడియం ఇన్చార్జి ప్రిన్సిపాల్ సట్ల పోతన్న,పాఠశాల ఆచార్యులు జె.సుధాకర్,అవధూత్,చక్రపాణి,కల్పన,అనిత,శిరోమని తివారీ,సుజాత,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ వృక్షాలను తొలగించాలని వినతి

**నిర్మల్ ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని పట్టణాలలో, గ్రామాలలో రహదారులపై ప్రకృతి వనాలలో నాటిన కోనో కార్పస్ వృక్షాలను తొలగించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ శశి మాట్లాడుతూ.. ఈ మొక్కల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. వందలాది మొక్కలు వృక్షాలుగా మారి ప్రకృతికి హాని కలిగించేలా ప్రమాదంగా మారాయని వాటిని తొలగించాలని కోరారు.

## విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి ఇంటి నిర్మాణానికై ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల జరిగిన విద్యుత్ షార్ట్ సర్కిట్ ప్రమాదంలో నష్టపోయిన గుడిసె కొమురయ్య ఇంటి నిర్మాణనానికి పాచ్చమ్మ బస్తీ యూత్ ఆధ్వర్యమంలో 7200/- కుర్మ సంఘం ఆధ్వర్యమంలో 9000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. మొత్తం 16,200 రూపాయల నగదు అందించినట్లు కుర్మ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ గడ్డం రాజు, పోచమ్మ బస్తీ వార్డు కౌన్సిలర్ గడ్డం విజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుర్మ సంఘం అధ్యక్షులు గుంట శ్రీశైలం,జెనరల్ సెక్రెటరీ కొంగొండ మధు,శ్రీనివాస్, సత్యనారాయణ, పాచ్చమ్మ బస్తీ యూత్ శ్రీనివాస్,ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆడపిల్లల ప్రాధాన్యత పై గ్రామ, పట్టణ ప్రాంతాలలో విస్తృత అవగాహన కల్పించాలి

**నిర్మల్ ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**



లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని భ్రూణ హత్యలు నివారించి ఆడపిల్లను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ధనరాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వైద్య,ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అడ్వైజరీ కమిటీ(పిసి & పిఎన్‌డిటి ఆక్ట 1994 ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, పుట్ట బోయేది ఆడ, మగ అని తెలుసుకోవడానికి, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లు ఆసుపత్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆడపిల్లల ప్రాధాన్యత పై గ్రామ, పట్టణ ప్రాంతాలలో విస్తృత అవగాహన కల్పించడానికి చేపట్టాల్సిన చర్యల పై చర్చించారు. ఈ సమావేశంలో డా. రజిని గైనకాలజిస్ట్, అడ్వకేట్, సామాజిక కార్యకర్త నిర్మల, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం

**నిర్మల్ ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**

కేసుల పరిష్కారానికి చర్యలను వేగవంతం చేయాలనీ జిల్లా జడ్జి కే. కరుణకుమార్ అన్నారు.



సోమవారం జిల్లా కోర్టు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, భూసంబంధిత, క్రిమినల్ కేసుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జైలులో ఉన్న ట్రయల్ ఖైదీల క్రింద ఉన్న కేసులలో చార్జ్ షీట్లు దాఖలు చేయాలనీ అన్నారు. క్రిమినల్ కేసులపై సాక్షులు, నిందితులు, విచారణ అధికారులు కోర్టులకు హాజరు కావాలని అన్నారు. పెండింగ్ కేసులు, 2020కి ముందు కేసుల పురోగతి, అలాగే గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, తదుపరి చర్యలపై చర్చించారు. కోర్టు భవనాలు, నిర్మల్‌లో న్యాయాధికారులకు నివాస గృహాల నిర్మాణానికి అంచనాల ప్రతిపాదనలు, బాసర్‌లో జ్యుడీషియల్ గెస్ట్ హౌస్ నిర్మాణం, జిల్లా కోర్టు భవనం విద్యుద్దీకరణ పనులు వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏ.ఎస్పీ కాంతిలాల్ పాటిల్, డి.ఎస్పీ గంగారెడ్డి, డి.ఆర్.ఓ గంగయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

**నిర్మల్ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 26 నుండి 29 వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా పొదుపు చేయడం అలవాటు చేసుకోండి, ఆర్థిక లాభాలను ఆర్జించండి, సైబర్ స్మార్ట్ అవ్వండి అనే వాల్ పోస్టర్లను బ్యాంకు, జిల్లా అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోస్టర్ల ఆవిష్కరణలో లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎంసీ అధికారిపై చర్యలు చేపట్టాలని వినతి

**నిర్మల్ ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**

ఐకెపి మెప్మా సుభాష్ డీఎంసీ అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, కౌన్సిలర్లు కలిసి సోమవారం మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఆయన చేసిన అవినీతిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరసన ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## అత్యున్నత స్థాయికి ఎదగాలంటే విద్యతోనే సాధ్యంతహశీల్దార్ చంద్రశేఖర్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థాయికి ఎదిగి, ఒక్క సంతకంతో వంద కుటుంబాల జీవన స్థితిగతులను మార్చగలిగే స్థాయికి చేరుకోవాలనే అంకిత భావం, పట్టుదలతో చదవాలని మండల తహశీల్దార్ చంద్ర శేఖర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు పరీక్షలపై భయం పోయేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అదనపు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి మండల తహశీల్దార్ చంద్ర శేఖర్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ హాజరై విద్యార్థులకు వార్షిక పరీక్షల సన్నద్ధతపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, జీవితంలో స్థిరపడేందుకు పదవ తరగతి ముఖ్య ఘట్టంగా నిలుస్తుందని విద్యార్థులు వార్షిక పరీక్షల కోసం చక్కగా చదువుతూ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. చదువును కష్టం అని భావించకుండా, ప్రతి నిమిషాన్ని ఆస్వాదిస్తూ ఇష్టపడి చదివితే అత్యున్నత ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఒక కొత్త విషయాన్ని తెలుసుకుంటున్నాం అనే ఉత్సాహవంతమైన ఆలోచనతో పుస్తకాలలోని పాఠ్యాంశాలను ఆకళింపు చేసుకుంటే విషయ పరిజ్ఞానం ఏర్పడి, అది జీవిత కాలం గుర్తుండిపోతుందని, మన తలరాతను మార్చుకునేందుకు విద్యను అనుకూలంగా మలచుకుంటే అద్భుతాలు సాధించవచ్చని పేర్కొన్నారు. పరీక్షలు సమీపించిన దృష్ట్యా సమయాన్ని ఏమాత్రం వృధా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని, ఒక్క నిమిషం వృధా చేసినా జీవితంలో మళ్ళీ మళ్ళీ ఇలాంటి అవకాశాన్ని పొందలేరని అన్నారు. సెల్ ఫోన్, సినిమాల మోజులో పడి చదువును నిర్లక్ష్యం చేస్తే అక్కడే ఆగిపోతామని, ఉన్నత భవితవ్యం లక్ష్యం నీరుగారిపోకుండా ఉండేందుకు గాను చదువుకు అడ్డుగా ఉన్న ప్రతి అలవాటును దూరం చేసుకోవాలని హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మీ ఆలోచనలు పక్కదారి పట్టకూడదని, చదువు మీదే ధ్యాస కేంద్రీకృతమై ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతకానీ కుల ధృవీకరణ పత్రంలో పద దోషాన్ని సరి చేయండి

### - నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్.**



నేతకానీ కులస్తులకు ప్రభుత్వం జారీ చేసే ధృవీకరణ పత్రంలో నేతకాని కి బదులుగా నెట్ కాని గా వస్తుందని, అంతర్జాలంలో పద దోషాన్ని సవరించి సరి చేయాలని కోరుతూ నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల పై చీలుకు నేతకాని కులస్తులు ఉన్నారని, వారు కుల ధ్రువీకరణ పత్రాన్ని పొందితే అంతర్జాలంలో నేతకానీ బదులుగా నెట్ కానీ వస్తుందన్నారు. దీంతో పిల్లల పాఠశాల, కళాశాలలో కుల ధృవీకరణ పత్రంలో నెట్ కానిగా, టిసి లలో మాత్రం నేతకానీ గా రాస్తున్నారని, రెండిటికి తేడా ఉండటంతో విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందని వాపోయారు. విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగం పొందాలనుకునే వారికి అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. నేతకానీ లకు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేటప్పుడు అంతర్జాలంలో హెచ్‌వి పదాలు రావడంలేదని సూచించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నేతకానీ లకు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేటప్పుడు సవరించి, నేతకానీ గానే కుల ధృవీకరణ పత్రం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కొండగొర్ల శ్రీనివాస్, కామెర దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాలను సమభావంగా చూడండి

### - సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్.**



గత మాసంలో సింగరేణి యాజమాన్యం నిర్వహించిన కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇచ్చే వరకు అన్ని యూనియన్ సంఘాలను సమభావంగా చూడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన సంఘం వారితోనైనా సమావేశాలు నిర్వహించాలని లేదా గెలుపు ధ్రువీకరణ పత్రం అందేవరకు అన్ని యూనియన్లతో సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సింగరేణి సిఎండి కి, సింగరేణి డైరెక్టర్లకు, సెంట్రల్ లేబర్ కమీషనర్ సిఎల్సి కు డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమీషనర్ డివై సిఎల్సి లకు లేఖను పంపించామని తెలిపారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి నెల గడిసినప్పటికి నేటి వరకు యాజమాన్యం గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు అధికారికంగా గుర్తింపు పత్రం ఇవ్వడంలో తాత్సారం చేయడంతో కార్మికుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. డిప్యూటీ సిఎల్సి వద్ద చేసుకున్న ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాల కాల పరిమితితో గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇచ్చేంతవరకు అన్ని యూనియన్లతో యాజమాన్యం కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికై వెంటనే రక్షణ, మైన్స్ కమిటీ సమావేశాలతో పాటు స్ట్రక్చరల్ కమిటీ సమావేశాలు అధికారికంగా నిర్వహించి అన్ని యూనియన్ సంఘాలను ఆహ్వానించాలని వారు డిమాండ్ చేశారు.

# అమృత్ భారత్ స్టేషన్ పథకంలో మంచిర్యాల ఉండటం సంతోషం

**మంచిర్యాల రూరల్, ఫిబ్రవరి 26 , సూర్య మేజర్ న్యూస్.**






భారత దేశంలో మొత్తం 554 రైల్వే స్టేషన్లు పునరాభివృద్ధికిగాను తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లకు , 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు మరియు అండర్ పాస్ ల శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అమృత భారత్ స్టేషన్ పథకం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా (వర్చువల్) గా ప్రారంభించారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధికి మోదీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు.అమృత్ భారత్ పథకంలో బాగంగా వర్చువల్ గా మంచిర్యాల రైల్వే స్టేషన్ పునర్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన మంచిర్యాల జిల్లాలో మూడు అండర్ పాస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంచిర్యాల రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అద్యక్షులు తో పాటు రైల్వే అధికారులు కలిసి ప్రారంభించారు.ముందుగా రైల్వే అధికారులు విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. అనంతరం రైల్వే అభివృద్ధి పై చెప్పట్టిన డ్రాయింగ్, వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విజేతలకు రఘునాథ్ , ఛాంబర్ ఆఫ్ కామర్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గుండా సుధాకర్ మరియు రైల్వే అధికారులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల పాలనలో నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలు కేటాయించి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. మంచిర్యాల జిల్లాలో నలుమూలల అభివృద్ధికి జాతీయ రహదారులు మరియు రైల్వే స్టేషన్ అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయించి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందిస్తున్నారని అన్నారు. దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని అన్నారు. మూడో సారి కేంద్రంలో అధికారంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేమని , కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక మంచిర్యాల రైల్వే స్టేషన్ లో మరిన్ని రైళ్ల నిలుపుదలకు కేంద్ర రైల్వే మంత్రి ని కోరుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏడిఆర్ఎం (సికింద్రాబాద్)ఎం.గోపాల్ , రైల్వే అధికారులు కౌశల్ పాండే , మోహనకృష్ణ, మంచిర్యాల సిసిఐ రవీంద్ర కుమార్ , స్టేషన్ మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ ఈ ఎం ఎం మజ్దూర్ కేటగిరి-02 కి ఎంపిక పరీక్ష

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఆర్కే ఓ.సి గనిలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హెవీ ఎర్త్ మూవింగ్ మిషనరీ (హెచ్ ఈ ఎం ఎం) మజ్దూర్ కేటగిరి-02 కి ఎంపిక పరీక్ష నిర్వహించడం జరిగింది. హెచ్ ఈ ఎం ఎం మజ్దూర్లకు మూడు సంవత్సరాల పనిలో అనుభవం కోరడం జరిగింది, మొత్తం-06 ఉద్యోగాలకు 05-దరఖాస్తులు రాగా, 04-ఉద్యోగులు ఇంటర్వ్యూ కు హాజరుకాగా,01- గైర్హాజరు అయ్యారు. మొత్తం 04-కి ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీ.జీ.ఎం ఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు, డి.వై.పి.ఎం సత్య బోస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి మహేందర్, పాల్గొన్నారు.



# బెల్లంపల్లి కృష్ణ మందిర్ గల్లీలో నిత్యం నరకం

**బెల్లంపల్లి టౌన్,ఫిబ్రవరి26,సూర్య మేజర్ న్యూస్**



బెల్లంపల్లిలోని కృష్ణ మందిర్ గల్లీలో వాహనదారులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇరువైపులా షాపులు ఉన్నా పార్కింగ్కు స్థలం లేక ఎక్కడబడితే అక్కడ షాపుల ముందు టూ వీలర్& కార్లు పార్క్ చేయడం వల్ల అటు ఇటు నిత్యం తిరిగే వాహనాలకు అంతరాయం కలిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇదే గల్లిలో నిత్యా పిల్లల హాస్పిటల ఉండడంవల్ల ఆరోగ్యం బాగాలేక ఈ గల్లీలో వస్తే వారికి ట్రాఫిక్ జామ్ కావడం వల్ల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని. దీనికి సంబంధించిన పోలీస్ అధికారులు తక్షణమే . షాపుల ఇరువైపులా పార్కింగ్ చేసే బండ్లపై చర్యలు తీసుకోవాలని ఏ షాపు ముందు అయినా పార్కింగ్ చేయకుండా పోలీసు శాఖ వారు అక్కడి షాప్ యజమానులకు చెప్పి అక్కడ పార్కింగ్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బెల్లంపల్లి అడవి పంది దాడిలో గాయపడిన గ్రామస్తుడు




**బెల్లంపల్లి టౌన్ ఫిబ్రవరి 26 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నియోజకవర్గం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన ఎండల పోశం ఒన్నాల రాజయ్య మామిడి తోటల్లో కూలిపని పోయినా సందర్భంలో అడవిపంది దాడి చేసి గాయ పరిచింది 108 లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం అయినది ప్రస్తుతం శాస్త్ర చికిత్స చేస్తున్నా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ , టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ కన్వీనర్ నాతరి స్వామి భూమయ్య మండల ప్రధాన కార్యదర్శి జాడి మహేష్ ఆగిడి అశోక్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో'ఆర్డినేట్ బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 26, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ మల్లికార్జున నగర్ లో నివాసముంటున్న గుడిసె కొమురయ్య ఇల్లు ఇటీవల కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోవడం జరిగింది. సోషల్ మీడియా ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించి సానుభూతిని తెలియజేస్తు పదివేల రూపాయలను ఆర్థికంగా సహాయం అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బి. భూమేష్,అధ్యక్షుడు బి.లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి కె.అశోక్, వైస్ ప్రెసిడెంట్ ఏ.కుమార్, ట్రేజరరి.టీ. సురేష్, సభ్యులు బి.సంపత్, కె.సంపత్, ఎస్.మహేందర్, ఎస్ మల్లేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

